

నర్సంపేట: తరలుతున్న బీఆర్ఎస్ పట్టణ శ్రేణులు



నర్సంపేట: దుగ్గొండి నుంచి..



నర్సంపేట రూరల్ : దాసరిపల్లి నుంచి..



నర్సంపేట రూరల్ : చంద్రయ్యపల్లి నుంచి..

# దారులన్నీ సీఎం సభకే..

- ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో తరలిన జనం
- తొలుత గ్రామాలు, మండల కేంద్రాల్లో ర్యాలీలు
- వాహనాల్లో తరలిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు

నర్సంపేట, నవంబర్ 13: దారులన్నీ నర్సంపేటలోని సీఎం కేసీఆర్ సభకే వెళ్లాయి. పట్టణ శివారులోని సర్వాపురంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ట్రాక్టర్లు, ఆటోలు, ట్రాలీలు, బైక్‌లపై భారీగా తరలారు. పట్టణంలోని 24 వార్డులకు చెందిన నాయకులు పెద్ద సంఖ్యలో వెళ్లారు. మధ్యాహ్నం ఒంటిగంట నుంచే జనం పోటెత్తారు. రోడ్లన్నీ వాహనాలతో నిండాయి. పల్లెల జనంతో పట్టణంలోని అన్ని వార్డుల నుంచి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. సీఎం కేసీఆర్ రానుండడంతో ఓపికగా ఉండి సాయంత్రం వరకు సభ ముగిసిన తర్వాత ఇళ్లకు చేరుకున్నారు.



నర్సంపేట రూరల్ : గురిజాల నుంచి సీఎం కేసీఆర్ సభకు తరలుతున్న బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు

### గ్రామాల నుంచి..

నర్సంపేట రూరల్: మండలంలోని భోజ్యానాయక్‌తండాలో ర్యాలీని సర్పంచ్ భూక్య లలితా వీరునాయక్ ప్రారంభించారు. ద్వారకపేటలో వార్డు కౌన్సిలర్లు మినుముల రాజు, రామసహాయం శ్రీదేవి, దాసరిపల్లిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వల్లాల కర్ణాకర్‌గౌడ్, రాజపల్లిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, ఇటుకాలపల్లి, నర్సింగాపురంలో సర్పంచ్ మండల రవీందర్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, మాదన్నపేటలో సర్పంచ్ మొలుగూరి చంద్రమౌళి, మాజీ సర్పంచ్ ఆకుతోట కుమారస్వామి, లక్నెపల్లిలో సర్పంచ్ గొడిశాల రాంబాబుగౌడ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పాత్కాల కొమ్మాలు, ఎంపీటీసీ ఉల్లేరావు రజిత, శ్యాంసుందర్, రామవరంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కొడారి రవన్న, గురిజాలలో సర్పంచ్ గొడిశాల మమత, ఎంపీటీసీ బండారు శ్రీలత, కమ్మపల్లిలో జడ్పీటీసీ కోమాండ్ల జయ, మహేశ్వరంలో ఎంపీపీ మోతె కళావతి జెండా ఊపి ర్యాలీలను ప్రారంభించారు.

### నెక్కొండ నుంచి..

నెక్కొండ: నర్సంపేటలో సోమవారం జరిగిన సీఎం కేసీఆర్ సభకు బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు భారీగా తరలివెళ్లారు. నెక్కొండ నుంచి ఎంపీపీ జాటోత్ రమేశ్, నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, జడ్పీటీసీ లావుడ్య సరోజా హరికిషన్, పీపీ అబ్దుల్‌నభి, అధికార ప్రతినిధి కొమ్ము రమేశ్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్, పట్టణ అధ్యక్షుడు కొనిజేటి భిక్షపతి, సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, కారింగుల సురేశ్, ఈదునూరి రమేశ్ తరలివెళ్లారు.

### చెన్నారావుపేట నుంచి..

చెన్నారావుపేట: మండలంలోని బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు సీఎం కేసీఆర్ సభకు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. మండల ఎన్నికల ఇన్‌చార్జి రాయుడి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జడ్పీటీసీ పత్తినాయక్, జడ్పీ కోఆప్షన్ సభ్యులు రఫీ, సీనియర్ నాయకులు బాల్నె వెంకన్న, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మెన్ సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ రాంరెడ్డి, కేతిడి వీరారెడ్డి ఆధ్వర్యలో భారీ ర్యాలీలతో వెళ్లారు.

### ఖానాపురం నుంచి..

ఖానాపురం: మండలం నుంచి 10వేల మందికి పైగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివెళ్లారు. మండలంలోని అన్ని గ్రామాలన్నీ గులాబీమయం అయ్యాయి.



నెక్కొండ: మండల కేంద్రం నుంచి..



చెన్నారావుపేట: మండల కేంద్రం నుంచి..



నర్సంపేట: గిర్నిబావి నుంచి



నర్సంపేట: నర్సంపేట నుంచి సీఎం సభకు తరలివెళ్తున్న మహిళలు



ఖానాపురం: చిలుకమ్మనగర్ నుంచి ర్యాలీగా వెళ్తూ..



నర్సంపేట రూరల్ : మహేశ్వరం నుంచి..



నర్సంపేట: పట్టణంలో నుంచి డప్పుచప్పుళ్లతో..



నర్సంపేట రూరల్ : ఆకులతండా నుంచి బైక్‌లపై వెళ్తూ..

## బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

నర్సంపేట రూరల్, నవంబర్ 13: బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. మండలంలోని గురిజాలకు చెందిన ఆకుల రవీందర్, పొదిల శ్రీధర్, మొగులోజు రమేశ్, చింతకాయల ప్రశాంత్, పర్శ శ్రీధర్, పొదిల శ్రీధర్, శ్రీరామోజు బ్రహ్మంతోపాటు మరికొందరు సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ ఆకుల రమేశ్‌గౌడ్ కండువాలు కప్పి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, క్లస్టర్ ఇన్‌చార్జిలు కడారి కుమారస్వామి, కట్ల సుదర్శన్‌రెడ్డి, మచ్చిక నర్సయ్యగౌడ్ ఉన్నారు. మండలంలోని చంద్రయ్యపల్లిలో పులి సంతోష్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్‌లో చేరారు.





గులాబీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ

## జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

నర్సంపేట రూరల్, నవంబర్ 13: మండలంలోని బీఆర్ఎస్ శ్రేణులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. కారు గుర్తుకు ఓటు వేసి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతున్నారు. సోమవారం మండలంలోని ముత్తోజిపేట, కమ్మపల్లి, గురిజాల, భాంజీపేట, రాములునాయక్‌తండాల్లో విస్తృత ప్రచారం కొనసాగించారు.



ముత్తోజిపేటలో ఇంటింటా ప్రచారం



నర్సంపేట రూరల్: గురిజాలలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

## బీఆర్ఎస్ అభ్యర్థి పెద్దిని గెలిపించుకుందాం

ఖానాపురం, నవంబర్ 13: నర్సంపేట ఎమ్మెల్యేగా మరోసారి పెద్ది సుదర్శన్‌రెడ్డిని గెలిపించుకుందామని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ డివిజన్ కన్వీనర్ కళ్లెపెల్లి సురేశ్ దళితులకు పిలుపునిచ్చారు. ఆదివారం బుధరావుపేట ఎస్సీ కాలనీలో పార్టీ ఎస్సీ సెల్ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా దళితుల అభివృద్ధి కోసం దళితబంధు ప్రవేశపెట్టారని తెలిపారు. ఎంతోమంది దళితులకు రూ.10లక్షల సాయం అందుకున్నారని పేర్కొన్నారు. మళ్లీ పెద్దిని గెలిపించుకొని సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అయితే దళితులందరికీ సంపూర్ణ న్యాయం జరుగుతుందని చెప్పారు. క్లస్టర్ ఇన్‌చార్జి నేలమారి నాగరాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు శాంతికుమార్, సీనియర్ నాయకులు రాజశేఖర్, మణెమ్మ, రవి, నర్సయ్య, భాగ్యమ్మ, వీరస్వామి పాల్గొన్నారు.